గురువారం : 19/03/2009
పాత సంచికలు | ఈ-పేప

సాక్షి

Fire Fox users download the font

# నాట్స్ వెబ్‌సైట్ ఆవిష్కరణ

హైదరాబాద్: సామాజిక సేవే లక్ష్యంగా ఏర్పడిన ఉత్తర అమెరికా తెలుగు సంఘం(నాట్స్) వెబ్‌సైట్




ను రాష్ట్రగవర్నర్ ఎన్‌డీ తివారి మంగళవారం తన నివాసంలో ఆవిష్కరించారు. ఉత్తర అమెరికా తెలుగు సంఘం లోగోతో పాటు జులై 2నుంచి నాలుగు వరకు ఫ్లోరిడాలో జరుగనున్న అమెరికా తెలుగు సంబరాల చిహ్నాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విదేశాల్లో స్థిరపడిన తెలుగు వారికి సేవచేయాలనే ఆలోచనతో కొత్తగా మరో సంఘాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని కొనియాడారు.

ప్రజలకు సేవచేయడానికి మరింత మంది ముందుకు రావాలని పిలుపునిచ్చారు. వ్యవస్థాపక సభ్యుడు సనిల్‌రవి మాట్లాడుతూ కొత్తగా ఏర్పాటు చేసిన ఈ సంఘం అటు తానాకు గానీ, ఆటాకు కానీ పోటీ కాదన్నారు. మరో సభ్యుడు గోపి అచంటి మాట్లాడుతూ తెలుగు సంబరాలను అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు చెప్పారు. ప్రముఖ గజల్స్ గాయకుడు గజల్ శ్రీనివాస్, సభ్యులు రాజ్‌కిషోర్, అనిల్ మంగళంపల్లి తదితరులు పాల్గొన్నారు.